క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని గుడిపల్లిలో మాధవరం సుందర్‌రావు జ్ఞాపకార్థం రోహిత్ చెవి, ముక్కు, గొంతు, కంటి ఆస్పత్రి నల్లొండ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 900 మందికి చెవి, ముక్కు, గొంతు, కంటి పరీక్షలు నిర్వహించి, మందులు,అద్దాలు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మాధవరం బాబురావు, సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, వల్లపురెడ్డి, నర్సింహా, యాదగిరి, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, రవి, వెంకటయ్య పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీక తీజ్



తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ

కొండమల్లేపల్లి : గిరిజనుల సంస్కృతీ, సంప్రదాయాలకు తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆంగోతు తండాలో నిర్వహించి తీజ్ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే తీజ్ వేడుకలు గిరిజనుల సంప్రదాయానికి అద్దంపడుతాయని పేర్కొన్నారు. అనంతరం మొలకల బుట్టలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ జగన్‌నాయక్, సుఖ్యానాయక్, పంతులునాయక్, సక్రునాయక్, మంగ్తానాయక్, కృష్ణనాయక్, హన్మానాయక్, యేకుల సురేష్, రమేశ్‌నాయక్, సుబ్బునాయక్, ఎండీ.ఖదీర్, సేవానాయక్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

దేవరకొండ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్‌రావు అన్నారు. ఆదివారం ఆ సంఘం దేవరకొండ డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గిరిధర్‌రావు ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యక్షులుగా మద్దిమడుగు అచ్యుత్‌కుమార్, పోతెం సహదేవుడ, చిర్ర వెంకట్‌రెడ్డి, బూడిద శ్రీనివాస్, శంకర్‌గౌడ్, మల్లేశ్, సాయిబాబాలను కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న సభ్యులు

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని సుద్ధబావితండా, బుగ్గతండా గ్రామ సమీపంలోని బ్యాక్ వాటర్ పరిధిలో ఉన్న శ్రీ తులసీ సాత్ దేవాలయ హుండిని ఆదివారం గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లెక్కించారు. దేవాలయంలో ఇటీవల జరిగి విత్తనాల పూజా కార్యక్రమంలో రూ.1.36లక్షలు హుండీ ఆదాయం వచ్చినట్లు బావోజీ బిక్కు నాయక్, చైర్మన్ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తావుర్యానాయక్, పాపానాయక్, రమేశ్, పిక్లానాయక్ తదితరుల పాల్గొన్నారు.

నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ పాలసీ బిల్లు ప్రవేశపెట్టాలి

నల్లగొండ టౌన్ : పార్లమెంట్‌లో నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ పాలసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని దేశ్‌కి బాత్ ఫౌండేషన్ సెంట్రల్ కో ఆర్డినేటర్ సబ్రీన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక హాజ్ భవన్‌లో జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ పాలసీ అనేది ప్రాథమిక హక్కు అన్నారు. ఈ సదస్సులో రాజేందర్‌శర్మ, డా.అన్సారి, కుతుబుద్దీన్, శ్రీనివాస్, రజీయొద్దీన్, సయ్యద్ హాషం, నజీరుద్దీన్, కట్టెల శివ పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామపంచాయతీలో టాటా ఏస్ వాహనం రోడ్డు పక్కకు ఉన్న స్తంభానికి ఢీకొని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకోగా ప్రమాదంలో డ్రైవర్ ఖాసింకు ఎలాంటి గాయాలు కాకపోవడం గమనార్హం.

శిథిలావస్థలో ప్రభుత్వ ఆస్పత్రి

- పెచ్చులూడి పడుతున్న పీహెచ్‌సీ పైకప్పు
- నూతన భవనానికి రూ.1.5కోట్లు మంజూరు
- అద్దెభవనంలోకి మార్చాలని కోరుతున్న సిబ్బంది, ప్రజలు



పైకప్పు కూలి ఇనుప చువ్వలు తేలిన గది



రోగుల పడకలపై నిలిచిన నీటిని తొలగిస్తున్న సిబ్బంది

పెద్దవూర : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలోకి చేరింది. దీంతో ఎప్పుడు కూలుతుందోనని ఆస్పత్రి సిబ్బంది, రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి పైకప్పు పెచ్చులూడుతూ ఇనుప చువ్వలు తేలాయి. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా భవనం పైకప్పు నుంచి నీళ్లు కారుతున్నాయి. ఆస్పత్రిలో మొత్తం పది గదులు ఉండగా ఏడు గదలు శిథిలావస్థలోకి చేరాయి. అన్ని గదుల్లోనూ పైకప్పు ఊడిపోయి ఇనుప చువ్వలు తేలాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఆస్పత్రి అంతా జలమయమైంది. రోగుల పడకల పైనా, ఆపరేషన్ థియేటర్ గది, ల్యాబ్‌లోనూ గోడలు, పై కప్పు నుంచి వర్షం నీళ్లు కారుతున్నాయి. దీంతో విలువైన ఆపరేషన్ సామగ్రి, మందులు, రికార్డులు తడిసి పోయి భద్రత లేకుండా పోయింది. ఆస్పత్రి సిబ్బంది, ఆస్పత్రి వచ్చే రోగులు కనీసం కూర్చొవడానికి కూడా వీలు లేకుండా ఉంది. సిబ్బంది ఆస్పత్రి గదుల్లో కారిన వర్షం నీళ్లను బకెట్లలో నింపి పారబోయాల్సిన పరిస్థితి దాపురించింది.

వర్షం వస్తే..

ఏడాది క్రితం ఒక రోజు రాత్రి సమయంలో ఆస్పత్రిలోని ఒక గదిలో పైకప్పు కూలి కిందపడింది. రాత్రి సమయం కావడంతో ఆస్పత్రిలోని ఆ గదిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రెండు, మూడు రోజులు ముసురుతో కూడిన వచ్చిందంటే చాలు విధులకు హాజరయ్యే సిబ్బంది డ్యూటీ సమయంలో భయం, భయంగా గడుపుతున్నారు. తుఫాన్‌లు వస్తున్నాయంటే సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఆస్పత్రికి రోగులు సైతం రావడానికి భయందోళన చెందుతున్నారు. ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరి, పైకప్పు పెచ్చు పెచ్చులుగా ఊడిపోతుండటం, వర్షాలు వస్తే గదులన్నీ జలమయం అవుతుండటంతో ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేయడం, మండల సర్వసభ్య సమావేశంలోనూ శిథిలావస్థలో ఉన్న భవనానికి నూతన భవనం మంజూరు చేయాలని నాలుగైదు పర్యాయాలు తీర్మానాలు చేయడంతో నూతన భవనానికి రూ.1.5 కోట్ల కేంద్ర నిధులు మంజూరు అయ్యాయి. కాగా భవన నిర్మాణం ఇప్పుడే ప్రారంభమైంది. ఇది పూర్తి కావడానికి ఎన్ని రోజులు పడుతుందో, అప్పటివరకు ప్రస్తుతం ఉన్న భవనం కూలకుండా ఉంటుందా అని మండల ప్రజలు సంశయం వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనం పూర్తి అయ్యేవరకు ఆస్పత్రి ల్యాబ్‌ను, ఆపరేషన్ సామగ్రిని వేరే అద్దె భవనంలోకి మార్చాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది



ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడో నిర్మించిన ఈ భవనం కావడంలో పైకప్పు పెచ్చులూడుతుంది. పది గదుల లో ఏడు శిథిలాస్థలో ఉన్నాయి. దీంతో ఫర్నీచర్‌తో పాటు వర్షం వచ్చినప్పుడు పైకప్పు నుంచి నీళ్లు కారుతున్నాయి. దీంతో విలువైన సామగ్రి, రికార్డులు, ఆపరేషన్ పరికరాలు సైతం తడిసిపోతున్నాయి.

–డాక్టర్ నగేష్, వైద్యాధికారి, పెద్దవూర

దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



మాట్లాడుతున్న పాండురంగారెడ్డి

పెద్దవూర : మండలంలోని తుంగతుర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం దేవాలయ కమిటీకి రూ.లక్ష విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 20 దేవాలయాలకు విరాళాలు అందించినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నిరుపేదలకు ఆర్థిక సహకారం అందించడంతో పాటు సీఎం కేసీఆర్ కలలు గన్న ఆకుపచ్చ తెలంగాణలో భాగంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా అన్ని గ్రామాల్లో పండ్ల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. సేవే పరమావధిగా బుసిరెడ్డి ఫౌండేషన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు అంకతి వెంకటరమణ, పమ్మి జనార్దన్‌రెడ్డి, జ్యోతిరామకృష్ణ, నరేష్‌నాయక్, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ప్రభావతి సంజీవరెడ్డి, మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, జూపల్లి మల్లయ్య, దారెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, సైదిరెడ్డి, అంతిరెడ్డి, మహేష్, గంగయ్య, సతీష్, సాంభయ్య, సత్యనారాయణ, శివ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాలో నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఏఆర్ నగర్ కాలనీలో ఇంటింటికీ యూత్ కాంగ్రెస్ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న సత్యనారాయణ

నల్లగొండ టౌన్ : ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ నాయకుడు సత్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక పీఆర్‌టీయూ భవన్‌లో జరిగిన జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడిగా గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మారబోయిన మధుసూదన్, కోశాధికారిగా అశ్వాక్‌అహ్మద్, ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడిగా పులిమామిడి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగయ్య, కోశాధికారిగా కట్టా సుధాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, దాస్, కోటగిరి దైవాదీనం, యూసూఫ్‌బాబు, జిల్లా యాదయ్య, దోటి శ్రీనివాస్, కత్తుల యాదగిరి, కంచనపల్లి చంద్రశేఖర్, సూరారపు రాంప్రసాద్, ముచ్చర్ల విజయ్, పిట్టల రామకృష్ణ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే నియోజకవర్గ కమిటీ ఎన్నిక



వెంకట్‌రెడ్డి , అధ్యక్షులు



సైదులు, ప్రధాన కార్యదర్శి

హాలియా : టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా హాలియా పట్టణానికి చెందిన వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే జర్నలిస్టుల జనరల్ బాడీ సమావేశంలో వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డిని సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పిట్టల సైదులు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడిగా పేలపూడి బాలకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సముద్రాల దామోదర్, లింగయ్య, కార్యదర్శులుగా సూరయ్య, ప్రసాద్, వెంకన్న, కోశాధికారిగా ఎస్‌కె మౌలానా, ఉమ్మడి వెంకట్‌రెడ్డి, నరేందర్, కార్యవర్గ సభ్యులుగా సైయ్యద్‌మియా, సైదులు, నర్సింహా, అప్పారావు, యేసురాజులను నియమించారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల అమలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరు తదితర సమస్యల పరిష్కానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ

నల్లగొండ రూరల్ : జిల్లా కేంద్రంలోని లెప్రసీ హెల్త్ సెంటర్‌లో ఆదివారం భక్తాంజనేయ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా చీరలు, న్యాప్‌కిన్‌లు అందజేశారు. సిరిప్రగడ శ్రీనివాస శర్మ, రుద్రాక్షి నరసింహ, వసంత, నీరజ, నాగమణి, లక్ష్మి, శేషగిరిరావు, శ్రీనివాస్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : నల్లగొండ పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల కారణంగా సోమవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 10 గంటల వరకు కలెక్టర్ బంగ్లా, స్కాట్‌హాల్, ప్రకాశం బజార్, జెడ్పీ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌ప్రాంతాల్లో నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మిర్యాలగూడ టౌన్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు



మిర్యాలగూడ : తుంగపాడు పాఠశాలలో..

మిర్యాలగూడ టౌన్ : సాకేత జూనియర్ కళాశాల కామర్స్(సీఈసీ) బ్యాచ్ 2002, శాంతినికేతన్ డిగ్రీ కళాశాల బి.కాం బ్యాచ్ 2005 పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పట్టణంలోని శ్రీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆనాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. తరువాత ప్రస్తుతం ఏస్థాయిలో ఒకరొకరు చెప్పుకున్నారు. ముందుగా ఆ నాటి గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, సమన్వయ కర్త కోళ్ల శ్రీనివాస్‌లతో పాటు కార్యక్రమ నిర్వాహకులు కొడిరెక్క నాగేందర్, రామానాయక్, ఉబ్బపల్లి సైదులు, మజాస్, సాయికిరణ్‌లతో పాటు ఇతర మిత్ర బృందం తదితరులున్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–2002 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ గత తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకోని రోజలంతా ఉల్లాసంగా గడిపారు. అనంతరం తమకు విద్యనేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.బాలాజీనాయక్, ఉపాధ్యాయులు బట్టు మధు, పివి.కేశవరావు, ఎన్.బాలయ్య, పి.భూపతిరెడ్డి, వి.భూపాల్‌రెడ్డ, ఎం.జాకీర్‌హుస్సేన్, కోట్యానాయక్, విద్యార్థులు విజయసింహారెడ్డి, కాంసాని సైదులు, మహిపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, భిక్షం, ఝాన్సీ, భారతి, విజయలక్ష్మీ తదితరులు ఉన్నారు.

కౌలు రైతులకు అండగా కస్తూరి ఫౌండేషన్



రైతులకు బియ్యం, చెక్కులు అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు

మిర్యాలగూడ : దేశానికి వెన్నెముక అయి రైతులను, కౌలు రైతులను ఆదుకునేందుకు కస్తూరి ఫౌండేషన్ ఈ ఏడాది నూతన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మెండె వెంకట్ అన్నారు. ఆదివారం దామరచర్ల మండలం వాచ్యాతండా గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులు రమావత్ లచ్చు, ధరావత్ చంద్రులు మృతిచెందగా ఒక్కొక్క కుటుంబానికి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 25కేజీల బియ్యంతోపాటు రూ.5వేల చెక్కులను అందజేసి రైతు కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా మెండె వెంకట్ మాట్లాడుతూ ఆ కుటుంబాలకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండేళ్ల పాటు ప్రతి నెల రూ.3వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవాసమితి అధ్యక్షుడు శ్రీకాంత్, ఎంపీటీసీ లావూరి లక్కిసింగ్, ఉప సర్పంచ్ తేజనాయక్, అన్నపూర్ణ సమితి సభ్యులు తిరుమలేష్, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు చెన్నూరి రవికుమార్, వాచ్యాతండా యూత్ సభ్యులు బాలకోటి, బాలాజీ, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి గుట్టపై సీడ్‌బాల్స్

నల్లగొండ రూరల్ : పట్టణంలోని బ్రహ్మంగారి గుట్టపై 1200 సీడ్ బాల్స్‌ను ఆదివారం నల్లగొండ కేంద్రియ విద్యాలయం పూర్వ విద్యార్థులు చలోజు దీక్షిత, జస్వంత్, మణికంఠలు వేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు సురేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.



సీడ్‌బాల్స్ వేస్తున్న విద్యార్థులు

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని శిక్షించాలి



మాట్లాడుతున్న రెమడాల పరుశురాములు

వేములపల్లి : వేములపల్లి శివారులోని సర్వే నంబర్ 652లో జర్నలిస్టులకు తహసీల్దార్ 1.20 ఎకరం స్థలం కేటాయించగా స్థలాన్ని చదును చేస్తున్న జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరుశురాములు అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ తహసీల్దార్ కేటాయించిన రాళ్లగుట్ట స్థలంలో జర్నలిస్టులు తమ సొంత ఖర్చులతో చదును చేసుకుంటుండగా కొందరు యాదవ కులస్తులు జర్నలిస్టులను కులం పేరుతో దూషించి దాడి చేయడం దారుణమన్నారు. జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని సంబంధిత అధికారులు, పోలీసులు వెంటనే శిక్షించాలన్నారు. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామన్నారు.

సామాజిక సేవలో యువత ముందుండాలి



మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడ అర్బన్ : సామాజిక సేవలో యువత ముందుండాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన రవీంద్రనగర్, ప్రకాశ్‌నగర్, వడ్డెరగూడ కాలనీల డీవైఎఫ్‌ఐ నూతన కమిటీ ఏర్పాటు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశాభివృద్ధిలో యువత కీలకమని, ప్రజాశ్రేయస్సు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. అందరికి ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో డీవైఎఫ్‌ఐ పోరాడుతుందని, ఆ లక్ష్య సాధనలో నిర్వహించే పోరాటాలకు యువత భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ముడావత్ రవినాయక్, సీఐటీయూ నాయకులు మల్లు గౌతంరెడ్డి, పాండు, దేశిరాం నాయక్, నాగేందర్, జగన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రామన్నగూడెంతండాను పంచాయతీగా ఏర్పాటు చేయాలి

పెద్దవూర : మండలంలోని రామన్నగూడెం తండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ నరేష్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ పొట్టివానితండా గ్రామ పంచాయతీ పరిధిలో రామన్నగూడెంతండా, ఏనేమీదితండా, తుమ్మచెట్టులు ఉన్నాయని, ఇవి పంచాయతీకి 2 నుంచి 4 కిలోమీటర్ల దూరం ఉన్నాయని తెలిపారు. రామన్నగూడెం, ఏనేమీదితండా, తుమ్మచెట్టులలో కలిపి 700ఓట్లు ఉన్నాయని, జీపీకి కావాల్సిన అర్హత రామన్నగూడెంతండాకు ఉందని పేర్కొన్నారు. గతంలో రామన్నగూడెం తండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని నిరసనలు సైతం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి నూతన జీపీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రమావత్ నాగ, హరికృష్ణ, హరిప్రసాద్, బాల్‌సింగ్ పాల్గొన్నారు.

వీర జవాన్‌ల సేవలు మరువలేనివి



కొణతాల పల్లిలో వీర జవాన్ తల్లిదండ్రులను సన్మానిస్తున్న బీజేపీ ఇన్‌చార్జ్ నివేదిత రెడ్డి

త్రిపురారం : దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్‌ల సేవలు మరువలేనివని నాగార్జునసాగర్ నియోజక వర్గ బీజేపీ ఇన్‌చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. మండలంలోని కొణతాపల్లి గ్రామానికి చెందిన మిట్ట శ్రీనివాస్ రెడ్డి లాన్స్ నాయక్‌గా పని చేస్తూ వీర మరణం పొందాడు. దీంతో ఆదివారం ×మేరీ మట్టి–మేరీ దేశ్¥ కార్యక్రమంలో భాగంగా త్రిపురారం బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని కొణతాల పల్లి గ్రామంలో వీర జవాన్ మిట్ట శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వీర జవాన్ మిట్ట శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల బీజేపీ అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, గంగా, సైదులు, నగేష్, గోవర్ధన్, జానయ్య, యాదగిరి, శ్రీను, నర్సింగ్ సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : ఆజాదీ కా అమృత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 'మేరా మాటి మేరా దేశ్' కార్యక్రమం అసెంబ్లీ కన్వీనర్ రేపాల పురుషోత్తంరెడ్డి, కో కన్వీనర్ కొండేటి సరితల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎన్ఎస్‌పీ క్యాంపులో గల తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి అక్కడి నుంచి జాతీయ జెండాలతో స్థూపం నుంచి సాగర్ రోడ్డు, మెయిన్ బజార్ రామాలయం వద్ద భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బీజేపీ, ప్రజా సంఘాలు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, రాష్ట్ర కిసాన్ మోర్చా కోశాధికారి కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సీతారాంరెడ్డి, పట్టణ, మండల బీజేపీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, పులి విద్యాసాగర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యాం, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు జానకిరాంరెడ్డి, ఎంరెడ్డి, రామచంద్రారెడ్డి, శేఖర్, చిల్లంచర్ల అభి, పెదమాం భరత్, పందిరి భాగ్యమ్మ, యాదమ్మ, సునిత, శ్రీనివాస్‌రెడ్డి, వేణు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా ఎంపికైన సతీశ్‌కు సన్మానం



సతీశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

నిడమనూరు: ఎస్‌ఐగా ఎంపికైన కొంపల్లి సతీష్‌ను పద్మశాలీ సంఘం నాయకులు ఆదివారం సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన కొంపల్లి సతీష్ ఫైర్ మెన్‌గా మిర్యాలగూడ అగ్నిమాపక కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాల్లో సతీష్ సివిల్ ఎస్‌ఐగా ఎంపికైనాడు. మండల కేంద్రానికి చెందిన పద్మశాలీ సంఘం నాయకులు సతీష్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కోమటి వెంకన్న, గుర్రం వెంకన్న, శ్రీను, పున్న శంకర్, రావిరాల శ్రీను, రావిరాల నాగరాజు, గుర్రం వేణు, కొంగరి సత్యం, రామలింగం, ఆదినారాయణ, నర్సింమ, కోడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలో నల్లగొండ



సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలోనే నేడు నల్లగొండ అభివృద్ధిలో ముందంజలో ఉందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ ఎల్లమ్మ గుడి నుంచి బొడ్రాయి వరకు రూ. 60 లక్షలతో సీసీరోడ్డు పనులకు ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మరో 3 నెలల్లో మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. తనను మరోసారి గెలిపిస్తే మర్రిగూడను ఊహించనివిధంగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు. అనంతరం మర్రిగూడకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి జేరిపోతుల అశోక్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. గుమ్మల శ్రీధర్‌రెడ్డి, మోత్కూర్ శంకర్, గోవర్ధన్, మల్లేష్, బొజ్జ స్వామి, శ్రీధర్, బాలకోటి, ప్రేమ్‌కుమార్, మహేష్, గణేష్, బీజేపీ నుంచి బీపంగి వినోద్ ఆధ్వర్యంలో మల్లేష్, సైదులు, ప్రశాంత్, రఘు, మహేష్, శివమణి, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్‌రెడ్డి, జేరిపోతుల భాస్కర్‌గౌడ్, మల్లికార్జున రెడ్డి, బొజ్జ వెంకన్న, రాధిక , యుగేందర్‌రెడ్డి, సందినేని జనార్దన్ గౌడ్, గోవింద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యాదయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.